శ్రీ బాలాజీ,

పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి

# కాలజ్ఞానం

దివ్యస్తోత్రాలు - నిత్యపూజ - దర్శనీయ స్థలాలు



కె.వీరబ్రహ్మాచారి

# శ్రీ మద్విరాట్
# పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి
## కాలజ్ఞానం - తత్త్వాలు - మహిమలు



సంకలనం

కె. వీరబ్రహ్మాచారి

-: ప్రచురణ :-

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | వచన కాలజ్ఞానం | 7 |
| 2. | కాలజ్ఞాన తత్త్వాలు | 49 |
| 3. | బ్రహ్మం గారు చూపిన మహిమలు | 76 |




## శ్రీ వీరబ్రహ్మంగారి సందేశం

తాము భోజనము చేయబోయే ముందుగానే ఇతరులకు పెట్టడం ఉత్తమ ధర్మం. తాము భోజనం చేసి యింకొకరికి పెట్టడం మధ్యమం. ఫలాపేక్షతో ఒకరికి అన్నదానం చేయటం అధమం. చాలకుండా అన్నం పెట్టటం అధమాధమం. దానాలన్నిటిలో అన్నదానం అత్యుత్తమం.

# శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి

**(1610-1693)**

శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు 17వ శతాబ్దంలో కాలజ్ఞాన తత్వాలను బోధించిన యోగి, హేతువాది, సంఘ సంస్కర్త. సాక్షాత్ దైవ స్వరూపుడు. బ్రహ్మంగారు తన కాలజ్ఞానములో భవిష్యత్తు గురించి చెప్పిన చాలా విషయాలు నిజమయ్యాయి. తీర్థయాత్రలు చేస్తున్నటు వంటి విశ్వబ్రాహ్మణ పుణ్యదంపతులు పరిపూర్ణయాచార్యులు, ప్రకృతాంబలకు కాశీ పట్టణంలో జన్మించి, కర్ణాటక రాష్ట్రం, స్కందగిరి పర్వతసానువులో స్థితమైన పాపాగ్ని మఠ (ప్రస్తుతం ఇది చిక్‌బళ్లాపూర్ జిల్లాలోని కళవారహళ్లిలో ఉన్నది) అధిపతులు వీరభోజయాచార్య, వీరపాపమాంబల వద్ద పెరిగిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి, కడపజిల్లాలోని కందిమల్లాయపల్లిలో చాలాకాలం నివసించి అక్కడే సజీవ సమాధి పొందారు. వీరబ్రహ్మము వలన ప్రసిద్ధి పొందుటచేత కందిమల్లాయపల్లె తర్వాతి కాలములో బ్రహ్మంగారిమఠంగా ప్రసిద్ధి చెందింది. ప్రపంచంలో ఏ వింత జరిగిన ఇది బ్రహ్మంగారు తన కాలజ్ఞానంలో ఆనాడే చెప్పారు అంటూ ప్రజలు గుర్తుకు తెచ్చుకుంటూ ఉంటారు. కాలజ్ఞానంలో చెప్పినవన్నీ పొల్లుపోకుండా ఇప్పటివరకు జరిగాయి. జరుగుతున్నాయి.

బ్రహ్మంగారు సాక్షాత్ దైవస్వరూపులు. రాబోయే కాలంలో జరగబోయే విపత్తుల గురించి తన కాలజ్ఞానంలో సుస్పష్టంగా వివరించి, జనులందరిని సన్మార్గంలో నడువమని బోధించిన మహిమాన్వితుడు. చరిత్రకారుల కాలజ్ఞాన పరిశోధన ఫలితంగా, బ్రహ్మంగారు చిన్నతనములోనే తల్లిదండ్రులను కోల్పోయి అత్రి మహాముని ఆశ్రమం చేరుకున్నారు. కర్ణాటకలోని పాపాగ్ని మఠాధిపతి యనమదల వీరభోజయచార్యులు, సతీ సమేతంగా సంతాన భాగ్యం కోసం పుణ్యక్షేత్రాలు సందర్శిస్తూ అత్రి మహాముని ఆశ్రమం చేరుకుంటారు. సంతాన ప్రాప్తికై పరితపిస్తున్న ఆ పుణ్యదంపతులకు, దైవస్వరూపులు అయిన

బాలబ్రహ్మంగారిని అత్రి మహాముని అందజేస్తూ, వీరభోజయాచార్య! ఈ బాలుడు, మహిమాన్వితుడు, మునుముందు, ఈ బాలుడు ఎన్నో వింతలు చూపించబోతున్నాడు అంటూ తెలియజేసాడు. ఆవిధంగా బ్రహ్మంగారు పాపాగ్ని మఠాధిపతి గారింట నూతన సంప్రదాయాల నడుమ పెరగుతూ వచ్చారు. (ఈనాడు కర్ణాటకలోని పాపాగ్ని మఠం బ్రహ్మంగారి ప్రథమమఠంగా పేరుగాంచి దివ్యక్షేత్రంగా వెలుగొందుతున్నది).

అతి చిన్న వయసులోనే, బ్రహ్మంగారు కాళికాంబపై సప్తశతి రచించి అందరిని అబ్బురపరుస్తాడు. బ్రహ్మంగారి పదవ ఏట వీరభోజయచార్యులు స్వర్గాస్తులవుతారు. అటు పిమ్మట దేశాటన నిమిత్తమై బయలుదేరబోతు తన తల్లి ఆశీర్వాదాలు కోరతాడు. అందకు, వారి తల్లి, నాయన, వీరంభోట్లయ్య (బ్రహ్మంగారు చిన్ననాడు వీరంభోట్లయ్యగా పిలువబడ్డారు, పాపాగ్ని ప్రస్తుత మఠాధిపతుల వద్ద దీనికి సంబంధించి శాసనాలు ఉన్నాయి), మఠాధిపత్యం స్వీకరించవలసిన నీవు ఇలా తల్లిని వదిలిపెట్టి దేశాటనకు బయల్దేరితే ఎలాగంటూ శోక సంద్రంలో మునిగిపోతుంది. అప్పుడు బ్రహ్మంగారు, తన తల్లి గారికి సృష్టిక్రమాన్ని వివరించాడు. స్త్రీ పురుషుల సంభోగం పవిత్ర కార్యమని, శుక్రశోణితంతో స్త్రీ గర్భధారణ గావించాక, గర్భం ధరించిన ప్రతి నెలలో, కడుపులో శిశువు ప్రాణం పోసే విధానాన్ని కళ్ళకు కట్టినట్టుగా వివరిస్తారు బ్రహ్మంగారు. ఆగామి, ప్రారబ్ధ, సంచిత కర్మ సిద్ధాంతము గురించి వివరించి ఆమెకు మాయ తెరను తొలగించి, లోక కళ్యాణ నిమిత్తమై దేశాటనకు బయల్దేరతారు బ్రహ్మంగారు.

అలా సంచారం చేస్తూ వివిధ ప్రాంతాలలో, వివిధ సందర్భాలలో తాను రచించిన దివ్యకాలజ్ఞానాన్ని ప్రజలందరికీ బోధిస్తూ అందర్నీ సన్మార్గులుగా మారుస్తూ, ఎంతో మహిమాన్వితులుగా ప్రసిద్ధి పొంది, తన అవతార లక్ష్యాన్ని సాధించారు శ్రీపోతులూరి వీరబ్రహ్మం గారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి వచన కాలజ్ఞానము

వీరబ్రహ్మేంద్రస్వామి జీవితంలో ఎన్నో మహిమలు జరిగినట్టు చెబుతారు. అయితే ఈ మహిమలు చూసినవారు, జరిగాయా లేదా అని తర్కించేవారి విషయం పక్కన పెడితే ఆయన చెప్పిన కాలజ్ఞానం మాత్రం భవిష్య సూచికగా అత్యధికశాతం హిందువులు నమ్ముతారు.

## కాల జ్ఞానం

సృష్టి మొత్తం కాలం ఆధీనంలోనే వుంటుంది. కేవలం మహాజ్ఞానులకు, యోగులకు మాత్రమే కాల పురుషుని గురించి జ్ఞానం వుంటుంది. అటువంటి యోగి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి. అందువల్ల ఆయన చెప్పిన కాలజ్ఞానం ఇప్పటికీ అత్యధికులకు అనుసరణీయంగా వుంటోంది.

## వీరబ్రహ్మేంద్రస్వామి బాల్యం

వీరబ్రహ్మేంద్రస్వామికే వీరం భొట్లయ్య అనే పేరు కూడా వుంది. వీర బ్రహ్మేంద్ర స్వామి తండ్రి పేరు వీర భోజ్య రాయలు, తల్లి వీర పాపమాంబ. ఎనిమిది సంవత్సరాల వయస్సు వచ్చేసరికి వీరబ్రహ్మేంద్రస్వామికి అపారమైన విజ్ఞానం ఏర్పడింది. ఆధ్యాత్మికం గురించి ఎక్కువగా ఆలోచిస్తూ, ఇతరులతో తక్కువగా మాట్లాడుతుండేవాడు.

జగద్గురు ఆది శంకరాచార్యుల లాగే వీర బ్రహ్మేంద్రస్వామి కూడా వివిధ విషయాలపై తాను జ్ఞానాన్ని సంపాదించటమే కాకుండా ఇతరులకు చెప్పేందుకు నిర్ణయించుకున్నారు. తండ్రి మరణించిన కొద్దికాలం తర్వాత తన తల్లిని వదిలి వివిధ ప్రదేశాలను సందర్శించేందుకు నిర్ణయించుకుని తల్లి అనుమతి కోరాడు. తల్లి పుత్ర ప్రేమ వల్ల దీనికి అభ్యంతరం చెప్పింది. అప్పుడు వీరబ్రహ్మేంద్రస్వామి తల్లికి వివిధ రకాల విషయాల గురించి జ్ఞానబోధ చేసి అశాశ్వతమైన ఈ దేహం కోసం, బంధాలు, అనుబంధాల కోసం ప్రతి క్షణం తపించటం వృధా ప్రయాస అని తెలియచెప్పాడు.

## శ్రీ వీరబ్రహ్మంగారు తన తల్లికి చేసిన జ్ఞానబోధ

➢ **శరీరతత్వం ఎలా వుంటుంది?**

వీర బ్రహ్మేంద్రస్వామి ఈ భౌతిక శరీరం ఏఏ అంశాలతో రూపొందుతుందో తల్లికి వివరించాడు.

➢ "ప్రాచీన వేదాలలో చెప్పిన విధంగా ఈ భౌతిక శరీరం అయిదు (పంచ) అంశాలతో రూపొందింది. అవి ఆకాశం, గాలి, అగ్ని, పృథ్వి, నీరు.

➢ వీటి కలయికతోనే 'నేను' అనే భావన ఏర్పడుతుంది. ఈ సమస్త చరాచర ప్రకృతిని అర్ధం చేసుకునేందుకు మనకు చెవి, కన్ను, ముక్కు వంటి జ్ఞానేంద్రియముల ద్వారానే సాధ్యపడుతుంది. వీటి ద్వారా వివిధ రకాల పద్ధతులలో, మార్గాలద్వారా జ్ఞానాన్ని సంపాదిస్తున్నాం.

అయితే వీటన్నిటిని సమగ్రంగా అర్ధం చేసుకోవటానికి ఉపయోగపడే తత్త్వమే నేను లేదా అహం. మనం సంపాదించే విషయ పరిజ్ఞానం మొత్తం మన మేధస్సుకు అర్ధమవటానికి కారణం ఈ తత్త్వమే.

ఈ పంచాంశాల వల్ల, కామ, క్రోధం, మోహం వంటివి రూపొందుతాయి.

➢ ఇవి ఎక్కువ తక్కువగా వున్నప్పుడు ఆ జీవుడు లేదా బుద్ధి ఆ దిశగా చలిస్తూ వుంటుంది.

➢ ఆత్మ అనేది నిమిత్తమాత్రంగా వుంటూ అన్నిటినీ గమనిస్తూ వుంటుంది. ఏది మంచిదో, ఏది చెడ్డదో చెప్పడం వరకే దాని భాధ్యత. అంతే కాని తప్పనిసరిగా నువ్వీ దిశలో వెళ్ళు అని ఆదేశించదు. ఆ విషయం బుద్ధి ఆధీనంలో వుంటుంది.

➢ బుద్ధి కర్మం ఆధీనంలో ప్రవర్తిస్తుంది. అందుకే 'బుద్ధి కర్మానుసారిణీ' అని పెద్దలు చెబుతారు. భౌతికంగా ఎంతటి గొప్పవాడయినా, కర్మనుంచి తప్పించుకోలేడు. శ్రీకృష్ణుడంతటి  మహాయోగి చివరకు ఒక బోయవాడి బాణం దెబ్బకు ప్రాణం విడిచాడు.

ఈ విషయాన్ని ఎవరు గ్రహిస్తారో, పరబ్రహ్మను ఎవరు ధ్యానిస్తారో వారికి దుఃఖం తగ్గుతుంది"అని తల్లికి వివరించారు వీరబ్రహ్మేంద్రస్వామి.

తర్వాత ఈ జనన మరణ చక్రాన్ని శాశ్వతంగా వీడిపోయేందుకు, మోక్షాన్ని సాధించేందుకు పరబ్రహ్మంను చేరుకునేందుకు ధ్యానం ఒక మార్గం అని చెప్పారు. బ్రహ్మంగారు చేసే కొన్ని పనులు వినేందుకు చాలా విచిత్రంగా వుండేవి. ఆయన ఒకవేపు ఒక కొండగుహలో కూర్చుని కాలజ్ఞానం రాస్తూ వుండేవారు. మరోవేపు పశువుల కాపరిగా కూడా కనబడేవారు.

## కాలజ్ఞానం రచించిన ప్రదేశం

తల్లిని వదిలి పుణ్యక్షేత్రాలు చుట్టి వచ్చేందుకు పయనమైన వీరబ్రహ్మేంద్రస్వామి ఒకనాడు బనగానపల్లెకు చేరారు. ఆ రోజు పగలంతా ప్రయాణం చేయటంతో తీవ్రంగా అలసిపోయారు. రాత్రికి ఆ ఊరిలోని ఒక ఇంటి వద్దకు చేరారు. నిద్రా సమయం ఆసన్నం కావటంతో అక్కడ వున్న అచ్చమ్మ అనే స్త్రీ ఇంటిముందు వున్న అరుగుపైన నిద్రకు ఉపక్రమించారు.

మరుసటి రోజు పొద్దునే అచ్చమ్మగారు, తన ఇంటి అరుగుమీద పడుకున్న వీరబ్రహ్మేంద్రస్వామిని చూశారు. ఈ సన్యాసి ఎవరో అని ఆలోచించి, ఆయనను వివరాలు అడిగారు. తాను ఏదో ఒక పని చేసేందుకు వచ్చానని చెప్పగా, తన దగ్గర వున్న ఆవులను తోలుకెళ్ళమని చెప్పింది అచ్చమ్మ. అలా గోవుల కాపరిగా మారిన వీరబ్రహ్మేంద్రస్వామి ఆవులను తీసుకుని దగ్గరలో వున్న రవ్వలకొండ దగ్గరకు వెళ్ళాడు.

అక్కడ ఎంతో ప్రశాంతంగా వున్న వాతావరణం ఆయనను ఎంతో ఆకర్షించింది. ఈ ప్రదేశం కాలజ్ఞానాన్ని రచించేందుకు తగిన ప్రదేశం అని నిర్ణయించుకున్నారు. ఒక గుహను తనకు ఆవాసయోగ్యంగా చేసుకున్నారు.

ప్రతిరోజు గోవులను తీసుకొని వచ్చి, వాటిని పొలంలో వదిలిపెట్టి మనస్సును ఒక చోట కేంద్రీకరించి ధ్యానంలో మునిగిపోయెవారు. ఆ ధ్యానం ద్వారా ఆయనకు రకరకాల అనుభవాలు కలిగేవి. వాటిన్నిటికి అక్షరరూపం కల్పించేవారు.

కాలజ్ఞానాన్ని మొదలుపెట్టేందుకు నిర్ణయించుకున్న వీరబ్రహ్మేంద్రస్వామి అక్కడ వున్న ఒక తాటి చెట్టు ఆకులను కోసుకుని, కొండలో వున్న గుహలో ఆ గ్రంథాన్ని రాయటం మొదలు పెట్టారు.

## కాలజ్ఞాన రచన నేపథ్యం

శ్రీ వీరబ్రహ్మం గారు అచ్చమ్మ గారి వద్ద గోవుల్ని మేపి గోపాలకుడిగా పనికి కుదిరారు. ప్రతిరోజు ఆయన గోవుల్ని ఊరి చివరకు మేతకు తీసుకు వెళ్ళేవారు. వాటిని మెతకు విడిచి అక్కడి గుహలో తాను గ్రంథం రాయటంలో నిమగ్నమయ్యే వారు. ఆ సమయంలో గోవులు అచ్చమ్మగారి పొలం దాటి వేరే వాళ్ళ పొలంలోకి వెళ్ళిపోతూ వుండేయి.

ఇలా జరగకుండా వుండేందుకు ఒక పుల్లతో ఆ గోవుల చుట్టూ పెద్ద వలయం గీశాడు. 'ఈ వలయం దాటి మీరు ఎక్కడికీ వెళ్ళవద్దు' అని గోవులను ఆదేశించారు ఆయన. తర్వాత ప్రశాంతంగా తన కాలజ్ఞానాన్ని కొనసాగించేవారు.

ఆయన కాలజ్ఞానాన్ని ఒకేసారి చెప్పలేదు. రక రకాల సందర్భాలలో వేర్వేరు వ్యక్తులకు తెలియజెప్పారు. అంతేకాకుండా చాలా భాగాన్ని ఒకచోట పాతిపెట్టారు. ఆ తర్వాత దానిపైన చింతచెట్టు మొలిచింది.

ఆయన కాలజ్ఞానాన్ని ఎందుకు పాతిపెట్టారు? ఇలా ఎందుకు చేశారు? అనే దానికి మాత్రం ఇప్పటివరకు జవాబు దొరకలేదు.

ఒకరోజు మామూలుగా తన విధి నెరవేర్చేందుకు పశువులను తోలుకుని కొండకు బయల్దేరాడు వీర బ్రహ్మేంద్రస్వామి.

యథాప్రకారం గోవుల చుట్టూ ఒక వలయం గీసి, కాలజ్ఞానం రాసుకునేందుకు తాటియాకులు, చెట్ల ముళ్ళు కోసుకుని కొండ గుహలోకి వెళ్ళిపోయారు వీర బ్రహ్మేంద్రస్వామి. ఆయనను అనుసరిస్తూ వచ్చిన అచ్చమ్మ ఇదంతా చూసి ఒక అద్భుతాన్ని చూసిన విధంగా ఆశ్చర్యంలో మునిగిపోయింది.

తన దగ్గర గోవులకాపరిగా పనిచేస్తున వీర బ్రహ్మేంద్రస్వామి ఒక జ్ఞాని అని అప్పుడు తెలుసుకోగలిగింది అచ్చమ్మ.

కానీ, గుహలోకి వెళ్ళి ఆయనతో మాట్లాడటానికి భయపడింది. తపస్సు చేస్తున్న మాదిరిగా కాలజ్ఞానాన్ని రాస్తున్న బ్రహ్మంగారి ఏకాగ్రతను భగ్నం చేసేందుకు ఆవిడ భయపడింది. అప్పటికి ఆయనతో ఏమీ మాట్లాడకుండా ఇంటికి తిరిగి వెళ్ళిపోయింది.

వీర బ్రహ్మేంద్రస్వామి గోవులను తోలుకుని తిరిగి రాగానే ఆయన పాదాలను నమస్కరించి, తెలియక తాను చేసిన తప్పులన్నిటినీ మన్నించమని కోరింది.

"నాకు దూషణ అయినా, పొగడ్తలయినా ఒక్కటే. నాకు నీవయినా, నా తల్లయినా ఒక్కటే. ఈ ప్రపంచంలోని జీవులన్నీ నాకు సమానమే" అని చెప్పిన బ్రహ్మంగారిని తనకు జ్ఞానోపదేశం కలిగించమని కోరింది అచ్చమ్మ.

ఆ పని ప్రస్తుతం చేసేందుకు వీలు లేదని, సమయం వచ్చినప్పుడు యాగంటి అనే పుణ్యక్షేత్రంలో జ్ఞానోపదేశం చేయగలనని చెప్పారు వీరబ్రహ్మేంద్రస్వామి. ఆ రోజు కోసం ఎదురుచూడసాగింది అచ్చమ్మ. వీరబ్రహ్మేంద్రస్వామి మాత్రం యధాప్రకారం కాలజ్ఞానాన్ని రాసి, అచ్చమ్మగారి ఇంటిలో వున్న పాతరలో పాతిపెడుతూ వుండేవారు.

ఒక శుభ దినాన అచ్చమ్మగారిని ఈశ్వర క్షేత్రమైన 'యాగంటి' కి తీసుకుని వెళ్ళారు వీర బ్రహ్మేంద్రస్వామి. అక్కడ జ్ఞానోపదేశం మొదలుపెట్టారు.

ఈ సందర్భంగా అచ్చమ్మ ఎన్నో ప్రశ్నలు వేశారు, వాటన్నిటికీ సామాన్యులకు అర్థమయ్యే విధంగా సరళమైన భాషలో జవాబులిచ్చారు వీరబ్రహ్మేంద్రస్వామి.

## అచ్చమ్మకు చేసిన జ్ఞానోపదేశం

- **"పరమాత్మ ఎక్కడ వున్నాడు?"**

"పరమాత్మ ఈ ప్రపంచంలోని ప్రతిచోటా వున్నాడు. ఈ పశువులలో, నీలో, నాలో, కీటకాలలో.... అన్నిటిలోనూ ఆయన నివాసం వుంటుంది".

- **"ఆయనకు ఏ విధంగా తెలుసుకోగలం?"**

"దానికి చాలా మార్గాలున్నప్పటికీ భక్తి, ధ్యానం శ్రేష్టమైనవి. భక్తి మార్గం అంటే కేవలం భగవంతుని ధ్యానిస్తూ జీవితాన్ని గడపడమే. దీనినే భక్తి యోగం అని కూడా అంటారు. ధ్యాన యోగం అంటే ప్రాణాయామం ద్వారా ఈ సృష్టిని బ్రహ్మంను గురించి తెలుసుకోవటమే".

- **"అతడిని ఏ రూపంలో మనం చూడగలం? స్త్రీయా పురుషుడా?"**

"పర బ్రహ్మ నిరాకారుడు. నిర్గుణుడు. మనం ఏ విధంగానూ నిర్వచించలేము"

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2486**

* * *

Read other books by Dr. Jayanti Chakravarthi @

**http://kinige.com/kbrowse.php?via=author&name=Dr.+Jayanti+Chakravarthi&id=522**